


TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 214

ప్రతి పదం ప్రజల పక్షం

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం | 8 ఫిబ్రవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA





# రాజన్న ఆజ్ఞ.... శీనన్న పాలన...

**జనసేవకుడిగా ఆది శ్రీనివాస్ అసాధారణ ప్రయాణం**

**వేములవాడ రాజకీయాల్లో సరికొత్త ట్రెండ్**

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మూలస్తంభం
- ఆది శివుడి ఆశీస్సులతో ఆది శ్రీనివాస్ పయనం
- దశాబ్దాల ప్రతిపాదనకు తన హయాంలో కార్యరూపం
- వేములవాడ రాజన్న ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం
- ఓడిపోయినా ప్రజల కోసమే తాపత్రయం
- గెలిచాక గతంలో ఎన్నడూ జరగని రీతిలో అభివద్ధి
- రూ.కోట్ల రూపాయలతో వేములవాడ పట్టణ ప్రగతి
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యం



వేములవాడ నియోజక వర్గంలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఆ నాయకుడు నియోజకవర్గమే నా ఇల్లు, ప్రజలంతా నా కుటుంబం అంటున్నాడు. పట్టణం విడిచి, తన ప్రజలను వదిలిపెట్టి కదిలేది లేదంటున్నాడు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇస్తున్నాడు. రాత్రీ పగలూ ఎప్పుడైనా సరే.. అవసరార్థులు వస్తే నేనున్నానంటూ అభయం ఇస్తున్నాడు. ఫలితంగా వేముల వాడ పట్టణం గతంలో ఎన్నడూ లేని రీతిలో ఒక అసాధారణ రాజకీయ సంస్కృతికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్యకు వచ్చి మళ్లీ అదృశ్యమయ్యే సాంప్రదాయ రాజకీయ నాయకుల తీరును అధిగమించి.. ప్రజాసేవను తన జీవిత లక్ష్యంగా మార్చుకున్న నాయకుడాయన. ఆయనే.. ఆది శ్రీనివాస్. ప్రభుత్వ విప్గా, వేములవాడ శాసనసభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆది శ్రీనివాస్కి రాజకీయం, పదవి అంటే కేవలం అధికారం కాదు, అది ప్రజాసేవకు ఒక లైసెన్స్ మాత్రమే అంటారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీకి మూల స్తంభంగా మారిన



వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పార్టీ విస్తరణ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి ప్రముఖ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్ నాయకత్వం వేములవాడ రాజకీయాల్లో కీలక మలుపుగా మారుతోంది.

వేములవాడ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఆ నాయకుడు నియోజకవర్గమే నా ఇల్లు, ప్రజలంతా నా కుటుంబం అంటున్నాడు. పట్టణం విడిచి, తన ప్రజలను వదిలిపెట్టి కదిలేది లేదంటున్నాడు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇస్తున్నాడు. రాత్రీ పగలూ ఎప్పుడైనా సరే.. అవసరార్థులు వస్తే నేనున్నానంటూ అభయం ఇస్తున్నాడు. ఫలితంగా వేముల వాడ పట్టణం గతంలో ఎన్నడూ లేని రీతిలో ఒక అసాధారణ రాజకీయ సంస్కృతికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్యకు వచ్చి మళ్లీ అదృశ్యమయ్యే సాంప్రదాయ రాజకీయ నాయకుల తీరును అధిగమించి.. ప్రజాసేవను తన జీవిత లక్ష్యంగా మార్చుకున్న నాయకుడాయన. ఆయనే.. ఆది శ్రీనివాస్. ప్రభుత్వ విప్గా, వేములవాడ శాసనసభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆది శ్రీనివాస్కి రాజకీయం, పదవి అంటే కేవలం అధికారం కాదు, అది ప్రజాసేవకు ఒక లైసెన్స్ మాత్రమే అంటారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీకి









మూల స్తంభంగా మారిన వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పార్టీ విస్తరణ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి ప్రముఖ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్ నాయకత్వం వేములవాడ రాజకీయాల్లో కీలక మలుపుగా మారుతోంది.ఆది శివుడి ఆశీస్సులతో ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆలయం పునరుద్ధరణ :

'శివుడాజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు' అన్నట్లు, ఆది శివుడి ఆదేశాలతోనే ఈ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణాన్ని మొదలుపెట్టించారు. దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న ఈ ఆలయ పునరుద్ధరణ అంశాన్ని ఆయన హయాంలోనే సాకారం చేస్తున్నారు. ప్రధాన ఆలయంతో పాటు





అనుబంధ ఆలయాల అభివృద్ధి కూడా ఈయన పర్యవేక్షణలోనే జరుగుతోంది.150 కోట్ల రూపాయలతో రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్నారు. వెయ్యి సంవత్సరాల పాటు పటిష్టంగా ఉండేలా నాణ్యమైన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇది కేవలం ఒక దేవాలయ అభివృద్ధి మాత్రమే కాదు, వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా తీర్చిదిద్దే మహోన్నత లక్ష్యంగా చెబుతారు ఆది శ్రీనివాస్.











# ఓడిపోయినా ప్రజలను వదలని నాయకుడు

ఆది శ్రీనివాస్ రాజకీయ ప్రయాణం సామాన్య నాయకుల కథ కాదు - ఇది అంకితభావం, పట్టుదల, ప్రజాసేవకు నిదర్శనం. ఎమ్మెల్యేగా గతంలో నాలుగు సార్లు ఓడిపోయినా ఐదో సారి గెలిచారు. అయితే, ఆయన విశేషం ఏమిటంటే - ఓడినా గెలిచినా ప్రజల్లోనే ఉన్నారు. ప్రజలను ఎప్పుడూ వదిలిపెట్టలేదు.నాలుగు సార్లు ఓటమిని చవిచూసినా ప్రజల సేవ చేయడం మానలేదు. వారి కష్టాలను తన కష్టాలుగా భావించారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేశారు. ఈ అంకితభావమే చివరికి ప్రజల హృదయాలను గెలుచుకుంది. ఐదో సారి






అవకాశం వచ్చినప్పుడు ప్రజలు ఆయనకు భారీ మెజారిటీతో విజయం అందించారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, గతంలో ఎవరూ చేయని స్థాయిలో అభివృద్ధి పనులు చేస్తున్నారు ఆది శ్రీనివాస్. వేములవాడ పట్టణంలోని ప్రజలు 50 ఏళ్లుగా కంటున్న కలలు, 10 సంవత్సరాలుగా కోరుకున్న కోరికలు అన్నీ ఈ రెండు సంవత్సరాల్లోనే సాకారం చేసేసే మహత్తర కార్యానికి ఆది శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ఇది ఆయన నిబద్ధతకు, కృషికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న సన్నిహిత సంబంధాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.



## మూడున్నర దశాబ్దాల ప్రజాసేవ

మూడున్నర దశాబ్దాలుగా పదవి ఉన్నా, లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ వస్తోన్న ఆది శ్రీనివాస్ అన్ని సాంప్రదాయ కట్టుబాట్లను పటాపంచలు చేశారు. ఎండ, వాన, రాత్రి, పగలు, కులం, మతం, ప్రాంతం, వర్గం ఇవేవీ తన సేవా స్ఫూర్తికి అడ్డుగా నిలవలేకపోయాయి. రోజుకు 24 గంటలూ, సంవత్సరానికి 365 రోజులూ ప్రజలకు అందుబాటులో ఉండడం ఆయన జీవనశైలిలో భాగం అయిపోయింది. ఆది శ్రీనివాస్కు తన నియోజకవర్గం ప్రజలంటే కేవలం ఓటర్లు కాదు, తన సొంత కుటుంబం. అధికారంలో ఉన్నా.. లేకున్నా, పదవిలో ఉన్నా.. లేకున్నా నిజాయితీతో కూడిన ఈ తత్వం ఆయనను ఈ తరం రాజకీయ నాయకులకు మార్గదర్శకుడిగా నిలబెడుతోంది. ఎన్నికల్లో ఓటమి ఎదుర్కొన్నా.. ప్రజల నుంచి దూరం కాకుండా, మరింత ఎక్కువగా గ్రామ గ్రామానా తిరుగుతూ ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ వచ్చారు. ఇక, ఎమ్మెల్యేగా గెలిచాక కూడా ఆ తీరును వదిలిపెట్టలేదు. ఇంకా ఉధృతంగా తనదైన సేవలు అందిస్తున్నారు.



## ఇల్లే ప్రజాదర్బార్

ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేందుకు.. ప్రతి ఒక్కరికీ తనను కలిసే వెసులుబాటు కల్పించేందుకు ఆది శ్రీనివాస్ తన నివాసాన్నే ప్రజాదర్బార్గా మార్చుకున్నారు. ప్రతిరోజూ వేములవాడ నియోజకవర్గంలోని నలుమూలల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే వేలాది ప్రజలతో ఆయన ఇల్లు కిటకిటలాడిపోతుంది. ఎవరికి ఏ సమస్య వచ్చినా, ఏ సమయంలోనైనా, తన ఇంటిగేటు తెరిచే ఉంటుందని ఆది శ్రీనివాస్ చెబుతారు. చెప్పడమే కాదు.. వచ్చిన ప్రతీ వ్యక్తిని చిరునవ్వుతో పలకరించడం, వారి కష్టాలను ఓపికగా విని తెలుసుకోవడం, వెంటనే పరిష్కారానికి కృషి చేయడం.. వంటి పరిణామాలతో ఆయన దినచర్య ప్రారంభం అవుతుంది. చాలా సమస్యలు అక్కడికక్కడే చిటికెలో పరిష్కరించేస్తారు. అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవలసిన విషయాల్లో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తారు.ఆది శ్రీనివాస్ సేవా దృక్పథంలో అత్యంత ముఖ్యమైన అంశం ఎలాంటి వివక్షలకు తావివ్వకపోవడం. తన పార్టీ, ప్రత్యర్థి పార్టీ అనే తేడా లేకుండా, కులం, మతం, ప్రాంతం అనేది చూడకుండా, తన దగ్గరికి ఎవరు వచ్చినా.. కాదనకుండా సాయం చేస్తారు. ఈ విశాల దృక్పథమే ఆయనను సగటు రాజకీయ నాయకుల కంటే భిన్నంగా నిలబెట్టింది. గత ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ను వ్యతిరేకించిన వాళ్లు, ఇతర పార్టీలకు ఓటు వేసిన వాళ్లు కూడా ఇప్పుడు సమస్యలతో ఆయన దగ్గరకు వస్తారు. వాళ్లను కూడా అందరి లాగే ఆప్యాయంగా పలకరిస్తారు. వాళ్ల సమస్యలు విని పరిష్కారానికి ప్రయత్నం చేస్తారు.











# ఓటమి ఎదురైనా సేవ మానలేదు

ఎన్నికల్లో ఎన్నిసార్లు ఓటమి పాలయినా, ఓటర్లే దానికి కారణం అని తెలిసినా.. ఆ ప్రజల నుంచి మాత్రం దూరం కాకపోవడం, మరింత కసిగా ప్రజలకు సేవ చేయడం, గ్రామ గ్రామానా తిరుగుతూ.. సమస్యలపై పోరాటం చేయడం, అధికారులను దిగివచ్చేలా చేయడం, వంటివి.. ఆది శ్రీనివాస్ రాజకీయ జీవితంలో అత్యంత స్ఫూర్తిదాయకంగా నిలిచే అంశాలు. అధికారంలో లేనపుడు కూడా, ఎమ్మెల్యే పదవి రానప్పుడు కూడా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం ఒత్తిడి తేవడం, అవసరమైతే నిరసనలు, ఆందోళనలు చేయడం.. చివరకు అనుకున్నది సాధించడం వంటివి ప్రజలను ఆకట్టుకున్నాయి. పట్టువదలని విక్రమార్కుడి మాదిరిగా ఆది శ్రీనివాస్ ప్రజల కోసం నిలబడటం చూసి, ఆయన నిబద్ధతను గమనించి.. చివరకు తమ విశ్వాసాన్ని ఆయనపై ఉంచి వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించారు. ఇన్నాళ్లు తాను చేసిన సేవలు, పోరాటాల ఫలితంగానే ఇప్పుడు పదవి వచ్చిందని, ఇక తానేమీ చేయాల్సిన అవసరం లేదన్న ఆలోచన ఆయనలో మచ్చుకైనా కనిపించదు. గెలుపుతో తన బాధ్యత మరింత పెరిగిందని భావించారు ఆది శ్రీనివాస్. అంతకు మించి ప్రజాసేవలో, అవసరార్థులకు ఆదుకోవడంలో నిమగ్నమయ్యారు ఆది శ్రీనివాస్. పైగా ఇప్పుడు రాష్ట్రంలో తమ పార్టీయే అధికారంలో ఉండటంతో ఆది శ్రీనివాస్ తన నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు.



## రైతుల సంక్షేమానికి కృషి :

రైతు బిడ్డ అయిన ఆది శ్రీనివాస్.. అన్నదాతల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తారు. చివరి ధాన్యపు గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇస్తూ.. కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటారు. తూకాల్లో మోసాలు జరగకుండా, సకాలంలో డబ్బులు అందేలా అధికారులతో సమన్వయం చేస్తారు.

## అభివృద్ధికి నాంది :

ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత, ఆది శ్రీనివాస్ నాయకత్వం, చొరవ కారణంగా వేములవాడ నియోజకవర్గానికి అపూర్వ అభివృద్ధి అవకాశాలు లభించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఆది శ్రీనివాస్ ప్రజా సేవా స్ఫూర్తిని గుర్తించి, వేములవాడకు వేయి కోట్ల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పథకాలను మంజూరు చేశారు. రాజ రాజేశ్వర స్వామి ఆలయ కాంప్లెక్స్ విస్తరణకు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటుకు, అడ్వానస్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు, విద్యా సంస్థలు నెలకొల్పేందుకు.. ఇలా అనేక రంగాల్లో నియోజకవర్గానికి అభివృద్ధి అవకాశాలు కల్పించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడం, నిరుద్యోగ యువతకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటివన్నీ ఆది శ్రీనివాస్ చొరవతోనే సాధ్యమయ్యాయి.
















# టెంపుల్ సిటీగా వేములవాడ

వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీ,నివాస్ ప్రతిపాదనలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికోసం ఇప్పటివరకు 150 కోట్ల రూపాయలు మంజూరు కాగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎంతగానో ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులను 47 కోట్ల రూపాయల వ్యయంతో మొదలుపెట్టారు. ఇప్పటివరకు అదనపు నిర్మాణాలు తొలగించడంతోపాటు.. రోడ్డుకి ఇరువైపుల డ్రైనేజ్ నిర్మాణం పూర్తయింది. ఇక, రాజన్న ఆలయంలో నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు 2 కోట్ల 18 లక్షల రూపాయలతో ఆలయానికి ప్రత్యేకంగా 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించారు. అంతేకాదు.. తిరుమలలో వెంగమాంబ అన్నదాన సత్రం తరహాలో 35 కోట్ల రూపాయలతో వేములవాడలో కూడా నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. 20 కోట్ల రూపాయల ఎస్టీపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రధాన ఆలయం మాత్రమే కాకుండా అనుబంధ ఆలయాల అభివృద్ధిని కూడా సమానంగా చేస్తున్నారు. 6 కోట్ల రూపాయలతో భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయము లోపల, బయట షెడ్స్ నిర్మాణము, ప్రసాద కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, ప్రత్యేక క్యూలైన్స్, స్నానపు షవర్స్ ఏర్పాటు పూర్తి చేయనున్నారు. కాగా, వేములవాడ చెరువులో 1 కోటి 40 లక్షల రూపాయలతో బోటింగ్ సౌకర్యం ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. 10 కోట్ల రూపాయలతో బద్దిపోచమ్మ ఆలయంలో కూడా పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు 2 కోట్ల రూపాయలతో గోశాలలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.













## జంక్షన్ల అభివృద్ధి - కొంగొత్త శోభ

వేములవాడ పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుండి బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ వరకు మొత్తం 3.6 కిలోమీటర్ల మేర 146 పోల్స్ తో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేశారు. జంక్షన్ల అభివృద్ధికోసం తాపాపూర్ జంక్షన్ వద్ద 1 కోటి రూపాయలు మంజూరు చేశారు. 9 కోట్ల 98 లక్షలతో కోరుట్ల బస్ స్టాండ్ నుంచి నూతన రోడ్డు నిర్మాణం పనులు మొదలయ్యాయి. మూలవాగులో బ్యూటిఫికేషన్ కోసం 80 లక్షల రూపాయలు మంజూరు చేశారు.మార్కెట్ యార్డ్ అభివృద్ధిపైనా ఆది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు. 30 సంవత్సరాల కలగా మారిన వేములవాడ పట్టణ మార్కెట్ యార్డ్ లో యారన్ డిపో 50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది పట్టణ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది.

## మౌలిక సదుపాయాల అభివృద్ధి

వేములవాడ పట్టణంలో సుమారు 16 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేస్తున్నారు. అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దసరా పండుగ సమయంలో జమ్మి చెట్టు వద్ద నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో మహాలక్ష్మి టెంపుల్ కమాన్ నుండి జమ్మి చెట్టు వరకు సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారు. మల్లారం చౌరస్తా వద్ద ఇటీవల 3 కోట్ల 50 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. అంతేకాదు.. గత ప్రభుత్వం అసమర్థత కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని 6 కోట్ల రూపాయలతో తిరిగి చేపట్టడం జరిగింది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు పూర్తయ్యింది. ఇక, వేములవాడ పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం 80 లక్షల రూపాయలతో నూతన షెడ్ల నిర్మాణం ముమ్మరంగా జరుగుతోంది. త్వరలోనే పనులు పూర్తయ్యి ప్రజలకు ఉపయోగంలోకి రానున్నాయి. వేములవాడ పట్టణ పరిధిలోని శాంతాజ్ పల్లిలో 1 కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కొనసాగుతోంది. మరో 3 లేదా 4 నెలల్లో ఇది నిర్మాణం పూర్తి చేసుకొని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.



# కుల, మత సంఘాలకు భవనాలు



కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వేములవాడ పట్టణంలో వివిధ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ కోసం రూ. 1.30 కోట్లు, ఎస్సీ భవన్ కోసం రూ.1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ కోసం రూ.1.30 కోట్లు మంజూరయ్యాయి. అలాగే, వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీఖానా అసంపూర్ణ భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.అలాగే, వేములవాడ పట్టణంలో 56 కుల సంఘాలకు సుమారుగా 3 కోట్ల 36 లక్షలు మంజూరు చేశారు. కుల సంఘ సభ్యులకు నిధుల మంజూరు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా అందజేశారు. నిధులు మంజూరు చేయించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు.

## పర్యావరణ పరిరక్షణ

నగరంతో పాటు.. భక్తుల వసతి గృహాల్లోని మురుగు నీరు ఆలయం చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గంగమ్మతల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు.

## మున్సిపాలిటి సమగ్రాభివృద్ధి

దీంతోపాటు.. వేములవాడ మున్సిపాలిటీలో పార్కింగ్ షెడ్డు నిర్మాణము కోసం 49 లక్షల 65 వేలు మంజూరయ్యాయి. 24 లక్షల రూపాయలతో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. 95 లక్షలతో టాయిలెట్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. వేములవాడ ఆలయం మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల డ్రైనేజీ, బీటీ రోడ్స్ నిర్మాణం, ఫుట్ పాత్, సెంట్రల్ లైటింగ్, జంక్షన్ నిర్మాణము కోసం 8 కోట్ల రూపాయలు మంజూరయ్యాయ. ఇరువైపుల డ్రైనేజ్ కాలువల నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యింది. మున్సిపాలిటీ పరిధిలో సాయిల్ వేస్ట్ పరికరాల కోసం 26 లక్షలు మంజూరు చేశారు. వేములవాడ పట్టణ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు బీటీ రోడ్డు నిర్మాణానికి 6 కోట్ల 94 లక్షల



నిధులు మంజూరయ్యాయి. వేములవాడ పట్టణములో బస్సు డిపో ముందు ఆగిపోయిన మినీ స్టేడియం పనులు తిరిగి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గంలో మాత్రమే కాకుండా.. రాజన్న సిరిసిల్ల జిల్లా అంతటా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతి రోజు ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను పొందడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేర్చడం, అవగాహన కల్పించడం వంటి విషయాల్లో ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. వేములవాడ పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ.. అవసరమైన నిధులను సంపాదించడంలో ఆయన విజయం సాధిస్తున్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి, పట్టణ సుందరీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఇలా.. అన్ని విషయాల్లోనూ ఆయన విశేషంగా శ్రద్ధ చూపిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

గడిచిన ఎన్నికల్లో 28వ వార్డులో స్వల్ప తేడాతో ఓటమిని చవిచూసిన గోపన్నగారి మాధవి లత ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి అధికారికంగా స్వాగతం పలికారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో వేములవాడ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని విప్ పిలుపునిచ్చారు. మాధవి లత రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అంకితభావంతో కృషి చేస్తానని ప్రకటించారు.అలాగే, వేములవాడ మున్సిపాలిటీలోని 27వ వార్డుకు చెందిన బుట్టి లావణ్య, బుట్టి రమేష్ దంపతులు కూడా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన విప్, కేవలం తన నాయకత్వంలోనే వేములవాడ పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం పట్టణ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రజలు కృషి చేయాలని, వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా.. వేములవాడ బీజేపీకి భారీ షాక్ ఇచ్చే విధంగా 12వ వార్డుకు చెందిన రామతీర్థం హరీష్, కృష్ణవేణి దంపతులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక వేములవాడ రాజకీయాల్లో కీలకమైన మలుపుగా పరిగణించబడుతోంది. హస్తం పార్టీలో కొనసాగుతున్న చేరికల జోరుతో ఇతర పార్టీలు అయోమయంలో కూరుకుపోయాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్ పదవి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ చేరికలు మరింత బలం చేకూరుస్తున్నాయి.












వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఇటీవల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు. అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఈ సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో విప్ ఆది శ్రీనివాస్ ప్రసంగిస్తూ.. అనేక కోణాల్లో పలు అంశాలను ప్రస్తావించారు. వేములవాడ సర్వతోముఖాభివృద్ధికి, అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి సంబంధించి, ఎన్నికల్లో నిర్వర్తించాల్సిన కార్యాచరణ గురించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## గెలుపే లక్ష్యం

ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వేములవాడ మున్సిపాలిటీ భవనంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అందరినీ గెలిపించాలని కోరారు. అభివృద్ధే శ్వాస రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని,

# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం





వేములవాడలో తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, అంతేకాకుండా.. తాను ప్రభుత్వ విప్ గా కూడా కొనసాగుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఉత్తర తెలంగాణ ప్రజల ఇలవేలుపు, భక్తుల కొంగు బంగారంగా చెప్పుకునే శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం పునరుద్ధరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.





## బేరీజు వేసుకోండి

గతంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చినప్పుడు వాళ్లు.. వేములవాడ పట్టణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆది శ్రీనివాస్ విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు.

గత ప్రభుత్వం పట్టణ అభివృద్ధిని కేవలం రంగురంగుల బ్రోచర్లలో మాత్రమే చూపించిందని, కానీ, తాను వచ్చాక అభివృద్ధి ఎలా ఉంటుందో నిరూపిస్తున్నట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేసీఆర్ తన లగ్గం ఇక్కడే అయ్యిందని, వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని బహిరంగ ప్రకటనలు చేసి మోసం చేశారని ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. తమకు ఒక కన్ను రాజన్న ఆలయం, ఇంకో కన్ను వేములవాడ పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నామని తెలిపారు. వెయ్యి సంవత్సరాల పాటు పటిష్టంగా నిలిచేలా రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.దాదాపు ఐదు దశాబ్దాలుగా వేములవాడ పట్టణ ప్రజలు, ఎక్కడెక్కడినుంచో తరలి వచ్చే రాజన్న భక్తులు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ఇప్పుడు తమ హయాంలో శరవేగంగా సాగుతున్నాయని, 10 కోట్ల రూపాయల వ్యయంతో మూలవాగులోని గుడి చెరువులో కలవకుండా పనులు చేస్తున్నామని



వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో ఎన్నికలు వస్తే కుల సంఘాల వద్దకు వెళ్లి నకిలీ మంజూరు పత్రాలు ఇచ్చారని విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో పట్టణంలోని 56 కుల సంఘాలకు 3 కోట్ల రూపాయల పైచిలుకు నిధులు మంజూరు చేశామని గర్వంగా తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్లు, వైద్య సహాయం



వేములవాడ పట్టణంలో ప్రతి గల్లీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు మంజూరు చేసిన జాబితాల్లో ఇంకా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందరికీ మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 5 ఏళ్లలో రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆది శ్రీనివాస్ వెల్లడించారు. వేములవాడ పట్టణములో ఇళ్లు లేని నిరుపేదలకు 485 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 24 కోట్ల 25 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. అలాగే మరో 144 మంది నిరుపేదలకు బస్సు డిపో ప్రక్కన 5 కోట్ల 56 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతోంది. వేములవాడ పట్టణంలో 2వ దశలో ఇండ్లు లేని వారందరికి ఇండ్లు ఇస్తామని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ హామీ ఇచ్చారు.ప్రజలకు వైద్యచికిత్సలకు సంబంధించి ఆపద వస్తే సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని, అంతేకాకుండా.. అర్హులైన వారికి, ఆపదలో ఉన్న వారికి అనేక మందికి ఎల్ఓసీలు కూడా అందజేశామని ఆది శ్రీనివాస్ చెప్పారు. ఇటీవలే వేములవాడ పట్టణ పరిధిలో వివిధ కారణాలతో చికిత్స చేయించుకున్న లబ్ధిదారులకు సుమారు 3 కోట్ల 11 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, సుమారు 87 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసీలు మంజూరు చేశారు. అంతేకాదు.. గతంలో ఎమ్మెల్యే ఎలా ఉండేవాడో మీకు తెలుసన్న విప్.. ఇప్పుడు తాను ఎలా ఉంటున్నానో కూడా మీరు చూస్తున్నారని పోల్చి చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో తాను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ల వారీగా వాళ్ల వాళ్ల వార్డుల్లో అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉందని, ముఖ్యమంత్రిగా యువ నాయకుడు రేవంత్ రెడ్డి ఉన్నారని, వేములవాడ ఎమ్మెల్యేగా తాను అండగా ఉన్నానని, అందుకే వేముల వాడ పట్టణం సర్వతోముఖాభివృద్ధి చెందాలంతే అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడమే కాదు.. ఇప్పటికే కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు వేములవాడలో కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో వేములవాడ పట్టణంలో భారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో పాటు.. జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సహకారంతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.









## ఎన్నికల్లో విజయం ఖాయం

వేములవాడ పట్టణంలో జరుగుతున్న భారీ అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర కృషి, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జరుగుతున్న భారీ చేరికలు ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించే అవకాశాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి పనులను కేవలం రెండు సంవత్సరాల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, విప్ ఆది శ్రీనివాస్ కృషితో సాధించడం పట్టణ ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల మద్దతును పెంచుతున్నాయి. వేములవాడ మున్సిపల్ చైర్మన్ పదవి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ పరిణామాలు అనుకూలంగా మారాయి.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణం కొత్త శకానికి నాంది పలుకుతోంది. నాలుగు సార్లు ఓడిపోయినా ప్రజలను వదలకుండా, వారి సేవలో నిమగ్నమై, ఐదో సారి అవకాశం వచ్చినప్పుడు గతంలో ఎవరూ చేయని స్థాయిలో అభివృద్ధి పనులు చేస్తున్న ఆది శ్రీనివాస్ నాయకత్వం ప్రజలకు ఆదర్శంగా తోస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి మరింత మద్దతు చేకూర్చాలని ప్రజలు నిశ్చయించుకున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మంత్రి కాకపోయినా మంత్రి స్థాయిలో పని చేస్తూ, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న ఆది శ్రీనివాస్ నాయకత్వం వేములవాడ పట్టణ ప్రజల్లో కొత్త ఆశలను నింపుతోంది.

## ముఖ్యమంత్రి ప్రశంసలు :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆది శ్రీనివాస్ సేవా స్ఫూర్తిని మెచ్చుకున్నారు. 35 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉన్న ఆది శ్రీనివాస్, తన నియోజకవర్గం అభివృద్ధి చెందితే తన జీవితం ధన్యమైందని భావించే రకం అని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఎన్నో ఎన్నికల్లో ఓటమి ఎదుర్కొన్నా, నియోజకవర్గానికిగానీ, ప్రజలకు గానీ దూరం కాకుండా, ప్రతి ఓటమి తర్వాత మరింత విస్తృతంగా తిరుగుతూ, ప్రజలకు నోట్లో నాలుకలా మారారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఆలోచించే ఆది శ్రీనివాస్ వంటి ఎమ్మెల్యేలు తనకు చాలా ఇష్టం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వ్యాఖ్యానించడం ఆది శ్రీనివాస్ వ్యక్తిత్వానికి నిదర్శనంగా చెప్పొచ్చు.

## ప్రజాప్రతినిధికి నిర్వచనం

ప్రజాప్రతినిధి అనే మాటకు ఆది శ్రీనివాస్ జీవితం నిజమైన నిర్వచనం అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అధికారం, పదవి కేవలం ప్రజలకు సేవ చేసే అవకాశాలు మాత్రమే అనే ఆయన విశ్వాసం సగటు రాజకీయ నాయకుల ఆలోచనలను మించిపోతుంది. ఎండ లేదు, వాన లేదు, రాత్రి లేదు, పగలు లేదు, విసుగు చెందకుండా, విరామం లేకుండా జీవిస్తున్న, ప్రజలకోసం పనిచేస్తున్న ఆది శ్రీనివాస్ కేవలం వేములవాడ ప్రజలకు, స్థానిక రాజకీయ నేతలకు మాత్రమే కాదు.. తెలంగాణ రాజకీయాలకే ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గెలిపించిన ప్రజలకు మరింత ఎక్కువ సేవ చేయడమే తన బాధ్యత అని భావించే ఆది శ్రీనివాస్, నిరాడంబరంగా, నిజాయితీగా ప్రజలకు సేవ అందిస్తూ ప్రజాప్రతినిధి పదవికి గౌరవం తెచ్చిపెడుతున్నారు.





వేములవాడ నియోజకవర్గంలో ఆది శ్రీనివాస్ పేరు ప్రతి ఇంటా, ప్రతి వ్యక్తి నోటా మారుమోగుతూ ఉంటుంది. విభిన్న వృత్తులకు చెందిన వాళ్లు, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన వాళ్లు కూడా ఆది శ్రీనివాస్ను తమ సొంత మనిషిగా, తమ కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారు. తమ జీవితాల్లో ఆది శ్రీనివాస్ తెచ్చిన మార్పును, ఆప్యాయంగా ఆదరించిన తీరును ఎప్పుడు కదిలించినా చెప్పడానికి సిద్ధంగా ఉంటారు.



# ప్రజల మాటల్లో, ఆశీర్వచనాల్లో ఆది శ్రీనివాస్

## ఏ సమస్య వచ్చినా మాకు అండదండ : ఉడతల రాము, ప్రభుత్వ ఉద్యోగి

తాను ప్రభుత్వ ఉద్యోగిని అయినప్పటికీ, జీవితంలో ఎన్నో సమస్యలు వస్తుంటాయి. కొన్ని ప్రభుత్వ పరమైనవి కావచ్చు, మరికొన్ని పూర్తిగా వ్యక్తిగతమైనవి కావచ్చు. ఏ సమస్య వచ్చినా, ఎంత చిన్న విషయమైనా, మేము నిస్సంకోచంగా మా ఆది అన్న దగ్గరికి వెళ్లగలం అనే నమ్మకం మాకు కల్పించారు. మా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు మాకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. ప్రభుత్వ పథకాల గురించి కూడా సరైన సమాచారం అందిస్తూ, మేము ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సాయం చేస్తారు. వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పుడు, కుటుంబంలో ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు, ఆది అన్న మాకు అండగా నిలుస్తారు. రాత్రైనా పగలైనా, ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చు, ఏ సమయంలోనైనా కలవచ్చు.. ఇతర నాయకులను కలవడం కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తుంది. కానీ మా ఆది అన్న దగ్గర అలా కాదు. నిజంగా చెప్పాలంటే, ఆది అన్న మా ఇంటి మనిషి. మేము ఏ పార్టీకి చెందినవాళ్లం అనే విషయం కూడా ఆయనకు ముఖ్యం కాదు. ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ బాగోగులే తన బాధ్యత. అందుకే ఆయన మా అందరి గుండెల్లో సంపాదించుకున్నారు.'

## ఆది అన్నతో కలిసి పనిచేయడం మా అదృష్టం : పులి రాంబాబు గౌడ్, రాజకీయ నాయకుడు

'నేను కూడా రాజకీయాల్లో చురుగ్గా ఉంటాను. అనేక మంది నాయకులను చూశాను, వారితో పనిచేశాను. కానీ, ఆది శ్రీనివాస్ వంటి నాయకుడు చాలా అరుదు. ఆయన నాయకత్వ శైలి, ప్రజలతో మమేకం కావడం, అందరినీ ఐక్యంగా నడిపించడం ఇవన్నీ ఆయన దగ్గర నేర్చుకోవాలి. మనం కలిసి ఉంటేనే ప్రగతిని సాధిస్తామని, ముందుకు పోగలుగుతామని, ఆది అన్న ఎప్పుడూ మాకు చెబుతుంటారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, సమిష్టి అభివృద్ధి కోసం పనిచేయాలని మాలో స్ఫూర్తిని నింపుతారు. నేనే కాదు, మా పార్టీకి చెందిన అనేక మంది కార్యకర్తలు ఆది అన్న మార్గదర్శకత్వాన్ని ఫాలో అవుతాం. ఎందుకంటే ఆయన మాలో ధైర్యాన్ని నింపుతారు, మా వెన్నంటి నిలుస్తారు, మార్గనిర్దేశం చేస్తారు. ప్రజలకు మంచి చేయాలనే నిబద్ధత ఆయన్ని ఇతరులకంటే వేరుగా నిలబెడుతుంది. అలాంటి నాయకుడితో కలిసి పనిచేయడం, ఆయన నుండి నేర్చుకోవడం నా అదృష్టం.'







## పార్టీలు కాదు, మనిషి బంగారం : రాజు, చిరు వ్యాపారి

'నేను ఒక చిన్న వ్యాపారిని. మా వ్యాపారంలో రకరకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటివి ఎదురైనప్పుడు సాధారణంగా ఎమ్మెల్యేలను కలవడం, మా సమస్య చెప్పుకోవడం చాలా కష్టం. కానీ మా ఆది శీనన్న విషయంలో అలా కాదు. మొదటిసారి ఆయన్ని కలిసినప్పుడు నాకు ఆశ్చర్యమే వేసింది. ఆప్యాయంగా పలకరించి.. నా సమస్యను ఓపిగ్గా విన్నారు. నేను ఏ పార్టీకి ఓటు వేశానో, గతంలో ఆయన్ను గెలిపించానో లేదో ఇవేవీ అడగలేదు. నా సమస్య ఏంటో మాత్రమే అడిగారు, వెంటనే పరిష్కరించేశారు. పార్టీలు ఏవైనా కావచ్చు, కానీ మనిషి బంగారం ఐతే చాలు అనేది నా అభిప్రాయం. మా ఆది శీనన్న అలాంటి బంగారు మనిషి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు.. అన్నీ ఆయన చొరవతోనే జరుగుతున్నాయి. మాలాంటి చిరు వ్యాపారస్థులకు కూడా ఎప్పటికీ అండదండగా ఉంటారు. ఆయన ఉన్నారనే నమ్మకం మాకు చాలు.'



# గరీబోళ్ల పెద్దన్న, మా ఇంటి మనిషి

చంద్రగిరి శ్రీనివాస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుడు 'నేను ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటాను. మా లాంటి వాళ్లకు రోజు రోజు సమస్యలే. ఆటోకు రిపేర్లు, పిల్లల చదువు, ఇల్లు అద్దె, అనారోగ్యం.. ఇలా ఎప్పుడో ఒక సమస్య ఉంటుంది. మునుపు ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ఎక్కడికి వెళ్లాలో తెలియకుండా ఇబ్బంది పడేవాళ్లం. కానీ, ఇప్పుడు మా ఆది శీనన్న ఉన్నారు. ఆయన మా గరీబోళ్ల పెద్దన్న. ఏ సమస్య వచ్చినా, ఎంత చిన్న విషయమైనా, ఆయన దగ్గరికి వెళ్లొచ్చు. మా సమస్యలన్నీ పరిష్కరిస్తారు.'



## మా జీవితాల్లో వెలుగు తెచ్చిన గొప్ప మనిషి

## భారతి బీడీ కార్మికురాలు

'మేము బీడీ కార్మికులం. చాలా తక్కువ సంపాదన. రోజు గడవడం, పిల్లల చదువులు, అవసరాలు మాకు చాలా పెద్ద సమస్యలు. చూసేవాళ్లకు ఒక్కోసారి మా సమస్యలు చిన్నవిగా కనిపిస్తాయి. అనారోగ్యం



పాలయితే.. మొత్తం కుటుంబం మీద ఎఫెక్ట్ పడుతుంది. ఇంతకు ముందు మా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియకపోయేది. ఎవరికైనా చెప్పినా పట్టించుకునేవారు కాదు. కానీ, ఆది శ్రీనివాస్ అన్నగారు వచ్చిన తర్వాత మా జీవితాల్లోనే మార్పు వచ్చింది. మా సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నారు. బీడీ కార్మికులకు ప్రభుత్వ సాయం అందేలా చూశారు. ఆరోగ్య బీమా పథకాల్లో మా పేర్లు చేర్చేలా చొరవ చూపించారు. మా పిల్లలకు స్కాలర్ షిప్లు వస్తున్నాయి. మా అందరి జీవితాల్లో వెలుగు కోసం ఆది శ్రీనివాస్ అన్నగారు కృషి చేస్తున్నారు. ఆయన మాలాంటి పేదవాళ్లను, కార్మికులను నిజంగా పట్టించుకుంటారు. ఆయన మా జీవితాల్లో తెచ్చిన మార్పును మేము ఎప్పటికీ మరచిపోలేం.'








## ధార్మికతతో నేర నిర్మూలన సాధ్యమని విశ్వసించే నాయకుడు

## భాస్కర్, దేవాలయ ఉద్యోగి

'నేను వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో పనిచేస్తాను. రోజూ వేలాది భక్తులు దర్శనానికి వస్తారు. మా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నగారు కూడా క్రమం తప్పకుండా దేవాలయానికి వస్తూ ఉంటారు. ఆయన ధార్మికత, ఆధ్యాత్మికత చూస్తే ముచ్చటేస్తుంది. ధార్మికతతో, ఆధ్యాత్మికత తోనే సమాజంలో నేర సామ్రాజ్యం అంతం అవుతుందని ఆది శ్రీనివాస్ గారు విశ్వసిస్తారు. భక్తి, ప్రభావం ప్రతి ఒక్కరిలో ఉండాలని, ఆ భగవంతుడిని నమ్మినవారికి మంచి విద్య, బుద్ధి, వివేకం కలుగుతాయని చెబుతూ ఉంటారు. ప్రజలకు ధార్మిక విలువల్ని తెలియజేయడంలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. దేవాలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కోసం ఎంతో కృషి చేస్తున్నారు. దేవాలయ కాంప్లెక్స్ విస్తరణకు ముఖ్యమంత్రి నుండి నిధులు తెప్పించడం ఆయన చొరవ వల్లనే సాధ్యమయ్యింది. ఆయన విశ్వాసం ప్రకారం, నైతిక విలువలు,



ధార్మిక భావాలు సమాజంలో బలపడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం. అందుకే ఆయన భౌతిక అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక ఔన్నత్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తారు. అలాంటి సమగ్ర దృక్పథం ఉన్న నాయకుడు మా ఎమ్మెల్యే అని మేము గర్వపడతాం.'ఇలా.. తన వేములవాడ నియోజకవర్గం ప్రజల మాటలు ఆది శ్రీనివాస్ సేవా స్ఫూర్తికి, విశాల హృదయానికి, నిస్వార్థ భావానికి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగి నుండి ఆటో డ్రైవర్ వరకు, రాజకీయ నాయకుడి నుండి బీడీ కార్మికురాలు వరకు, చిరు వ్యాపారి నుండి దేవాలయ ఉద్యోగి వరకు అందరి హృదయాల్లోనూ ఆది శ్రీనివాస్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇదే నిజమైన ప్రజా నాయకత్వం, ఇదే నిజమైన ప్రజాప్రతినిధికి ఉండాల్సిన తత్వం.



అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405